పత్రికాప్రకటన కాకినాడ జూలై 26, 2019.

జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సింగిల్ విండో విధానంలో వచ్చిన అన్ని ధరఖాస్తులకు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలక్టరు డి.మురళీధర్ రెడ్డి పరిశ్రమ శాఖ జనరల్ మేనేజర్‌ను ఆదేశించారు.

శుక్రవారం నాడు కాకినాడ కలక్టరేట్ లో జిల్లా పరిశ్రమ ప్రమోషన్ కమిటీ సమావేశం సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలక్టరు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలక్టరు మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనకు ఏకగవాక్ష విధానంలో వచ్చిన దరఖాస్తులకు ప్రభుత్వ నియమ నిబంధనలు అనుసరించి సత్వర అనుమతులు ఇవ్వాలని ఆదేశి ంచగా అన్నిటికి అనుమతులు ఇచ్చామని జిఎమ్ తెలిపారు. అదే విధంగా రుణాలు మంజూరు అయిన పరిశ్రమలకు సబ్సిడీ అర్హులైన వారికి ఇవ్వాలని ఆంధ్రాబ్యాంకు ఎల్‌డిఎమ్‌ను కలక్టరు ఆదేశించారు. డిజిటల్ సిగ్నేచర్ మ్యాపింగ్ కు అవసరమైన చర్యలు చేపట్టి నూరుశాతం సబ్సిడీ ఇవ్వాలని కలక్టరు సూచించారు. ప్రత్తిపాడు మండలం లంపకలోవలో ఏర్పాటు చేయనున్న మెస్సర్స్ వీరభధ్ర ఎక్స్ పోర్టు ప్రవేట్ లిమిటెడ్ కంపెనీకి పంచాయితీ అనుమతికు కలక్టరు అంగీకారం తెలిపారు. 30కోట్ల రూ.లు వ్యయంతో ఏర్పాటు చేసే ఈ కంపెనీలో 1500 మందికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్థానిక ప్రజలకు ఉపాధి కల్పించాలని కలక్టరు తెలిపారు. రాజమహేంద్రవరంలో గల బాంబోవర్కర్సు ఇండస్ట్రియల్ కోపరేటివ్ సోసైటీ అటవీ శాఖ సబ్సిటీ వెదురు రాజమహేంద్రవరంలో ఉన్నది ఇవ్వాలని కోరగా కలక్టరు అటవీ శాఖ అధికారులను సదరు వెదురు ఇవ్వాలని ఆదేశించారు. కొత్తగా పరిశ్రమల స్థాపనకు ఎంత పెట్టుబడి అవసరమున్న వివరాలకు కలక్టరు పరిశ్రమశాఖ అధికారులతో చర్చించారు. పరిశ్రమలో రిస్ట్రక్చరింగ్ కొరకు బ్యాంకు కమిటీని ఏర్పాటు చేయాలని, ఆ కమిటీలో పరిశ్రమల శాఖ అధికారిని నియమిచాలని కలక్టరు ఆంధ్రబ్యాంకు ఎల్‌డిఎమ్ కు ఆదేశించారు. ఈ నెల 30వ తేదీన బ్యాంకు సమావేశం ఉందని అనంతరం రిస్ట్రక్చరింగ్ కు తగు చర్యలు చేపడతామని ఎల్‌డిఎమ్ తెలిపారు.

ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎమ్ బి.శ్రీనివాసరావు, ఎపిఐఐ జెడ్ఎమ్‌కెపి సుధాకర్, డిపిఓ ఎస్.వి నాగేశ్వర నాయక్, డిటిసి ప్రతాప్, కార్మిక శాఖ అసిస్టెంట్ , డిప్యూటీ కమీషనర్ బుల్లిరాణి, పోల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ ఎ.రామారావునాయుడు, ఎపి డిసిఎల్ డిఇ.రాంబాబు, పోలీస్, ఫైర్, అటవీశాఖ, తదితరశాఖల అధికారులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)